దసరాకు నియామకాలు

- అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో పత్రాలు అందజేస్తాం..
- అతి తక్కువ సమయంలో రిజల్ట్స్ వెల్లడించాం..
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒకే ఒక్క డీఎస్సీ..
- డీఎస్సీ ఫలితాలు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 11062 టీచర్ ఉద్యోగాలకు 2, 46, 584 మంది పోటీ..

04

www.aksharadarbar.com
సోమవారం 30, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :201 | పేజీలు : 05 | వెల : 05

ఎవరికి వారే..!

(ఎందరుండి ఏం లాభం..?)

- ఇద్దరు మంత్రులు, విప్‌తోపాటు ప్రభుత్వ సలహాదారు ఉన్నా ఫలితం శూన్యం..
- ఎంపీలిద్దరిదీ ఇదే తీరు..
- నేతలు, కార్యకర్తలకు మధ్య పెరుగుతున్న గ్యాప్
- మార్పు కోరుకున్న ప్రజల్లోనూ అసంతృప్తి..

02

- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి పది నెలలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 11 మంది హస్తంపార్టీ
- ఎమ్మెల్యేల మధ్య సమన్వయలోపం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి పది నెలలు అవుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 12 నియోజకవర్గాలకుగాను ఎన్నికల్లో పదింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో ప్రస్తుతం జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్య 11కి చేరింది. జనగామలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మినహా.. మిగిలిన వారంతా అధికార పార్టీకి చెందిన వారే. వీరంతా బాధ్యతలు చేపట్టి ఏడాది కావస్తుండగా నేటికీ వారి మధ్య సమన్వయం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరికి వారే యమునా తీరే చందంగా నడుచుకుంటున్నారనే విమర్శలున్నాయి. జాతీయస్థాయి సమస్యలతోపాటు వరంగల్ జిల్లాకు తీసుకురావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై ఉమ్మడి కార్యాచరణ లోపించడం స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లాకు ఫలానా ప్రాజెక్టు కావాలని, ఫండ్ కేటాయించాలని ఇప్పటి వరకు ముఖ్యమంత్రిని ఎమ్మెల్యేలంతా కలిసిన సందర్భంలేదు. అదేవిధంగా వరంగల్, మహబూబాబాద్ ఎంపీలు ఇద్దరూ ఇదే దారిలో వెళ్తున్నట్లే కనిపిస్తోంది. మరోపక్క.. కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలు పలువురు నామ్ కే వాస్తేగా మిగిలిపోయారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సొంత నియోజకవర్గాల్లోనూ వారు తమ మార్క్ చూపలేకపోతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈక్రమంలోనే మార్పు కోరుకున్న ప్రజల్లోనూ అధికార పార్టీ ఎమ్మెల్యేల తీరు వల్ల ఒకింత అసంతృప్తి వ్యక్తమవుతోంది.

–అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

ఏసీబీ వలలో వెటర్నరీ అసిస్టెంట్

- రూ.6వేలు లంచంతీసుకుంటూ పట్టుబడిన పాల్..
- నల్లగొండ జిల్లా చింతపల్లిలో ఘటన

04

మినీ స్టేడియానికి అడుగులు!

- ఇప్పటికే కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్
- ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు సైతం సుముఖత
- అక్షర దర్బార్ కథనానికి స్పందన


కాటారం మినీ స్టేడియం

ఏమైందీ..!!

కాటారం మినీ స్టేడియానికి గ్రహణం
అప్పుడున్న చలనం ఇప్పుడేమైందీ
మినీ స్టేడియానికి మెనీ ప్రాబ్లమ్స్
కలెక్టర్లు మారినా కలగానే మినీ స్టేడియం

04

కాటారం.. ఐదు మండలాలకు హెడ్ క్వార్టర్ గా ఉండి అప్‌గ్రేడ్ సిటీగా పిలవబడుతున్న స్థానికుల ఆశా నగరం. అలాంటి ఆశా నగరమనుకునే కాటారంలో నిరాశజనకమైన పరిస్థితులు ప్రజలకు ఎదురవుతున్నాయి. కాటారంలో ఎందుకు సెటిలయ్యామా కనీసం వాకింగ్ చేయడానికి కూడా స్థలం లేని దుస్థితి అంటూ సెటిలర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితులు. సెటిలర్స్ మాట అటుంచితే స్థానికులమని జీవించే జనం మాత్రం నిస్సుగ్గుగా మా ఊరిలో కనీసం గ్రౌండ్ కూడా లేదని చెప్పుకోలేని వ్యవహారం నెలకొంది. కాటారం అనేది పేరుకే ఊరని లోన ఊరు దిబ్బని చెప్పుకుంటూ పలువురు చెవులు కొరుక్కుంటున్న సందర్భాలు మమేకవ్వగా ఈ మాటలకు కారణం లేకపోలేదు. కాటారంలోని ప్రధాన సమస్యగా

కాటారం ప్రజల ఆకాంక్ష అయిన మినీ స్టేడియం కల నెరవేరబోతుందా... అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. 'మినీస్టేడియం ఏమైంది..' 'అందని ద్రాక్షగా మినీ స్టేడియం'.. అనే వరుస కథనాలను అక్షరదర్బార్ ప్రచురించింది. దీంతో స్పందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు స్టేడియం ఏర్పాటు దిశగా కృషి చేస్తున్నారు. సోమవారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ మినీ స్టేడియం స్థలాన్ని సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇదివరకే గత కొన్ని రోజుల క్రితం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సైతం మినీ స్టేడియం స్థలాన్ని పరిశీలించారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సైతం స్టేడియం నిర్మాణానికి సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. –అక్షర దర్బార్, కాటారం

03

నరేశ్‌రెడ్డికి అస్వస్థత

- గుండెపోటుతో దవాఖానలో చేరిక
- ఐసీయూలో చికిత్స అందిస్తున్న వైద్యులు
- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత పరామర్శ

03

రోడ్డు ప్రమాదంలో మాజీ వైస్ ఎంపీపీ మృతి

- ఏడాది క్రితం యాక్సిడెంట్‌లో ఆమె భర్త మరణం
- మహాదేవపూర్ మండలంలో విషాదం

02

బస్తీమే సవాల్

వినయ్‌భాస్కర్ వర్సెస్ నాయిని రాజేందర్‌రెడ్డి

05

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఎవరికి వారే..!

ఉమ్మడి జిల్లాలో ఎందరుండి ఏం లాభం..?

- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి పది నెలలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 11 మంది హస్తంపార్టీ
- ఎమ్మెల్యేల మధ్య సమన్వయలోపం
- ఇద్దరు మంత్రులు, విప్‌తోపాటు ప్రభుత్వ సలహాదారు ఉన్నా ఫలితం శూన్యం..
- ఎంపీలిద్దరిదీ ఇదే తీరు..
- నియోజకవర్గం తప్ప ఉమ్మడి జిల్లా అభివృద్ధి, ప్రగతిపై పట్టింపేదీ..?
- నిధులు, కొత్త ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రిని ఎమ్మెల్యేలంతా కలిసిన సందర్భమేది..?
- సొంత ఇలాఖాలోనూ మార్క్ చూపలేకపోతున్న పలువురు ప్రజాప్రతినిధులు..
- నేతలు, కార్యకర్తలకు మధ్య పెరుగుతున్న గ్యాప్
- మార్పు కోరుకున్న ప్రజల్లోనూ అసంతృప్తి..

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి పది నెలలు అవుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 12 నియోజకవర్గాలకుగానూ ఎన్నికల్లో పదింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో ప్రస్తుతం జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్య 11కి చేరింది. జనగామలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మినహా.. మిగిలిన వారంతా అధికార పార్టీకి చెందిన వారే. వీరంతా బాధ్యతలు చేపట్టి ఏడాది కావస్తుండగా నేటికీ వారి మధ్య సమన్వయం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరికి వారే యమునా తీరే చందంగా నడుచుకుంటున్నారనే విమర్శలున్నాయి. జాతీయస్థాయి సమస్యలతోపాటు వరంగల్ జిల్లాకు తీసుకురావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై ఉమ్మడి కార్యాచరణ లోపించడం స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లాకు ఫలానా ప్రాజెక్టు కావాలని, ఫండ్ కేటాయించాలని ఇప్పటి వరకు ముఖ్యమంత్రిని ఎమ్మెల్యేలంతా కలిసిన సందర్భంలేదు. అదేవిధంగా వరంగల్, మహబూబాబాద్ ఎంపీలు ఇద్దరూ ఇదే దారిలో వెళ్తున్నట్లే కనిపిస్తోంది. కేంద్రంలోని పథకాలతోపాటు ఉమ్మడి జిల్లా అవసరాలు, కొత్త జిల్లాలకు నవోదయ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు వంటి విషయాలపై ఇప్పటి వరకు ఏ ఒక్కరూ కనీసం రెప్రిజెంటేషన్ ఇవ్వకపోవడం వారి సమన్వయానికి, ప్రజాసమస్యల పరిష్కారంపై వారికి ఉన్న నిబద్ధతకు అద్దంపడుతోంది. మరోపక్క.. కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలు పలువురు నామ్ కే వాస్తేగా మిగిలిపో యారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సొంత నియోజకవర్గాల్లోనూ వారు తమ మార్క్ చూపలేకపోతు న్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈక్రమంలోనే మార్పు కోరుకున్న ప్రజల్లోనూ అధికార పార్టీ ఎమ్మెల్యేల తీరు వల్ల ఒకింత అసంతృప్తి వ్యక్తమవుతోంది.



ఆ నిబద్ధత ఏదీ..?

ఉమ్మడి జిల్లానుంచి భూపాలపల్లి, ములుగు, పరకాల, నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్, పాలకుర్తి, వర్ధన్నపేట, వరంగల్ ఈస్ట్, వరంగల్ వెస్ట్, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నారు. ఇదే జిల్లాలో ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుగా కొనసాగుతున్నారు. మొత్తం 11 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు, ఇద్దరు ఎంపీలతోపాటు ఐదుగురు కార్పొరేషన్ చైర్మన్లు ఉన్నప్పటికీ అధికార పార్టీ నాయకులతో ఒక్క కోఆర్డినేషన్ మీటింగ్ కూడా జరగకపోవడం పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేస్తోంది. దీంతో కార్యకర్తలకు, నాయకులకు మధ్య గ్యాప్ రోజురోజుకు పెరిగిపోతోంది. ముఖ్యంగా జిల్లాలోని మంత్రులు జిల్లా ఇన్చార్జి మంత్రి ఈ మధ్య మీటింగ్‌లు జరిపినప్పటికీ అది కేవలం తూతూమంత్రంగానే కనిపిస్తుంది. స్పష్టమైన అభివృద్ధి కోణంపై చర్చ జరిగినట్లుగా ఎక్కడా నిర్ధారణలు లేవు. ఇదే అంశంపై ప్రజలు తలోరకంగా చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వడం వరకే మన పని గానీ, ప్రజా అభివృద్ధి పట్ల గానీ, సమస్యల పట్లగానీ నిబద్ధత ఆపార్టీకి, ఆపార్టీలో నాయకులకు, ప్రభుత్వానికి లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో సమస్యలపై పట్టింపేదీ..?

ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి పలు సమస్యలు అనేక ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్నాయి. గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలతోపాటు విభజన చట్టంలో పొందుపర్చిన అంశాలు పెండింగ్‌లోనే ఉన్నాయి. ముఖ్యంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వ్యాగన్ వర్క్‌షాప్, కాజీపేట రైల్వే డివిజన్, బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం ప్రజలు ఏండ్లకొద్ది ఉద్యమిస్తున్నారు. జిల్లాకు కేంద్రీయ విశ్వవిద్యాలయంతోపాటు ఐఐఎం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మామునూరు విమానాశ్రయం, సెంట్రల్ జైలు, వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణం కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. కాళోజీ హెల్త్ యూనివర్సిటీకి ఫండింగ్, మెగా టెక్స్‌టైల్ పార్క్ మీద దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వరంగల్ నగరం చుట్టూ రింగ్‌రోడ్డు, మాస్టర్‌ప్లాన్ అంశం ఏండ్ల కొద్ది కాగితాలకే పరిమితమైంది. అదేవిధంగా కంతనపల్లి, దేవాదుల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి జిల్లాలోని ఆలయాల అభివృద్ధితోపాటు చారిత్రక రామప్ప, వెయ్యి స్తంభాల గుడి, ఖిలా వరంగల్‌ను ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధిచేయాలి. వరంగల్ టు హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్‌పై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు అంశం పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ప్రభుత్వాలు మారుతున్నా సమస్య మాత్రం పరిష్కారం కావడంలేదు. వందలాది మంది జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తూనే ఉన్నారు. గత ప్రభుత్వం మాట ఇచ్చి మోసం చేసిందని, ఈ ప్రభుత్వంలోనైనా సొంతింటి కల నెరవేరుతుందన్న ఆశతో ఉన్నారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు వీటన్నింటిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన వైస్ ఎంపీపీ కారు

రోడ్డు ప్రమాదంలో మాజీ వైస్ ఎంపీపీ మృతి

- ఏడాది క్రితం యాక్సిడెంట్ లో ఆమె భర్త మరణం
- మహాదేవపూర్ మండలంలో విషాదం

అక్షర దర్బార్, మహాదేవపూర్: భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మాజీ వైస్ ఎంపీపీ బందం పుష్పలత సోమవారం హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గత సంవత్సరం రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడుగా పని చేసిన ఆమె భర్త బందం లక్ష్మారెడ్డి భూపాలపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా కొద్ది రోజుల క్రితమే ఆయన సంవత్సరీకం జరిగింది. మహాదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామానికి చెందిన బందం పుష్పలత తన కూతురు కుమారుడితో కలిసి హైదరాబాద్ వెళ్ళగా ఔటర్ రింగ్ రోడ్ లో కారు ప్రమాదానికి గురై ఆమె అక్కడికక్కడే మృతిచెందగా ఆమె కూతురు గాయాలతో ఆసుపత్రిలో చేరినట్టు బంధు వర్గాలు తెలిపాయి. సంవత్సర కాలంలోనే భార్యాభర్తలిద్దరూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మండలంలో, వారి స్వగ్రామం బొమ్మాపూర్ లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

లారీల అడ్డాలో అధికారి వసూళ్లు!

- ఒక్కో ఇసుక లారీ నుంచి రూ.2 వేల కలెక్షన్
- వే బిల్లు సమయం గడిచిపోయిందని బెదిరింపు

అక్షరదర్బార్, హనుమకొండ: ఇసుక రవాణా చేస్తున్న లారీల ఓనర్ల నుంచి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు డబ్బు వసూళ్ల కోసం మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలుస్తుంది. ఏదో ఒక కారణంతో సాధ్యమైనంతవరకు వసూళ్లకు పాల్పడుతున్నట్లు జరిగిన ఘటనలను పరిశీలిస్తే స్పష్టం అవుతుంది. క్వారీల నుంచి ఇసుకలోడుతో బయలుదేరిన లారీలను మార్గమధ్యంలో ఆపి ఓవర్ లోడ్ పేరుతో కొన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఇప్పటికే ఎంతో కొంత డబ్బు వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా హనుమకొండలో ములుగు రోడ్డు సమీపంలో గల ఇసుక లారీల అడ్డా వద్ద సోమవారం గనుల శాఖ అధికారినని ఒకరు తమ సిబ్బందితో వసూళ్లకు పాల్పడటం చర్చనీయమైంది. క్వారీల నుంచి వేబిల్లు ద్వారా ఇసుక రవాణా చేస్తున్న లారీల యజమానులు ములుగు రోడ్డు సమీపంలో గల తమ అడ్డా వద్ద నిలిపివేసి తర్వాత వరంగల్ నగరంలో అవసరం ఉన్న వినియోగదారుల నిర్మాణం, పనుల వద్ద అన్ లోడ్ చేస్తుంటారు. ఇందులో భాగంగా అడ్డా వద్ద వారి నుంచి ఇసుక నోటీతో వచ్చి అడ్డా వద్ద ఉన్న ఇసుక లారీలను మైనింగ్ అధికారినని చెప్పిన ఒకరు లారీలో ఉన్న ఇసుక వే బిల్లులను పరిశీలించినట్లు తెలిసింది. అయితే ఇసుక రవాణా కోసం పొందిన వే బిల్లు గడువు ముగిసిపోయిందని అడ్డా వద్ద ఉన్న రెండు లారీల నుంచి డబ్బు వసూలు చేసినట్లు సమాచారం. ఒక్కో లారీ నుంచి రూ2 వేలు తీసుకుని సదరు లారీలను వదిలేసినట్లు తెలిసింది. డబ్బు ఇవ్వకపోతే పోలీస్ స్టేషన్ దాకా వెళ్లాల్సి ఉంటుందని అధికారి పేర్కొన్నట్లు సమాచారం. దీంతో స్టేషన్ దాకా వెళ్లటం ఎందుకని రెండు లారీల యాజమానులు డబ్బు సమర్పించుకున్నట్లు సమాచారం. క్వారీల నుంచి ఇసుకను రవాణా చేసే సమయంలో వే బిల్లు సమయాన్ని పరిగణలోకి తీసుకోవాల్సిన అధికారులు వినియోగదారులకు చేరడానికి ముందు అడ్డా వద్ద ఉన్న లారీల వద్దకు వచ్చి వేబిల్లులోని 24 గంటల సమయం ముగిసినా లారీలో ఇసుక నిల్వ ఉందని వసూళ్లకు దిగటంతో ఇదేమిటని ఇసుక లారీల యజమానులు తల పట్టుకున్నారు.

స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్


కాటారం మినీ స్టేడియం
ఏమైందీ..!!
కాటారం మినీ స్టేడియానికి గ్రహణం
అప్పుడున్న చలనం ఇప్పుడేమైందీ
మినీ స్టేడియానికి మెనీ ప్రాబ్లమ్స్
కలెక్టర్లు మారినా కలగానే మినీ స్టేడియం
04
కాటారం.. ఐదు మండలాలకు హెడ్ క్వార్టర్ గా ఉండి అప్‌గ్రేడ్ సిటీగా పిలవబడుతున్న స్థానికుల ఆశా నగరం. అలాంటి ఆశా నగరమనుకునే కాటారంలో నిరాశజనకమైన పరిస్థితులు ప్రజలకు ఎదురవుతున్నాయి. కాటారంలో ఎందుకు సెటిలయ్యామా కనీసం వాకింగ్ చేయడానికి కూడా స్థలం లేని దుస్థితా అంటూ సెటిలర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితులు. సెటిలర్స్ మాట అటుంచితే స్థానికులమని జీవించే జనం మాత్రం నిస్సుగ్గుగా మా ఊరిలో కనీసం గ్రౌండ్ కూడా లేదని చెప్పుకోలేని వ్యవహారం నెలకొంది. కాటారం అనేది పేరుకే ఊరని లోన ఊరు దిబ్బని చెప్పుకుంటూ పలువురు చెవులు కొరుక్కుంటున్న సందర్భాలు ముమ్మేకవ్వగా ఈ మాటలకు కారణం లేకపోలేదు. కాటారంలోని ప్రధాన సమస్యగా భావిస్తున్న జనం వాకింగ్ చేద్దామంటే కనీసం గ్రౌండే లేదా అనీ చర్చించుకుంటున్నారు. -అక్షర దర్బార్, కాటారం
అక్షర దర్బార్ 18 Sep 2024 - Page 1 https://www.aksharadarbar.com/epaper/cli

కాటారంలో మినీ స్టేడియానికి అడుగులు!

- ఇప్పటికే కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్
- ఫలిస్తున్న 'అక్షర దర్బార్' చొరవ
- మంత్రి శ్రీధర్ బాబు సైతం సుముఖత

అక్షర దర్బార్, కాటారం: కాటారం ప్రజల ఆకాంక్ష అయిన మినీ స్టేడియం కల నెరవేరబోతుందా.... అంటే అవుననే సంకేతాలు క్రమక్రమంగా దర్శనమిస్తున్నాయి. ఓ వైపు కాటారం ప్రజల్లో మినీస్టేడియంకై కొంతమేర చైతన్యం వస్తుండగా వీ వాంట్ మినీ స్టేడియమంటూ వాట్సాప్ గ్రూపుల్లో చర్చించుకుంటున్నారు. మరో వైపు జక్కు శ్రావణ్ అనే యువకుడు ప్రజా వాణితో పాటు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తూ తన పోరాటాన్ని కొనసాగిస్తున్నాడు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సైతం ఎప్పటికప్పుడూ ఐటీ మినిష్టర్ శ్రీధర్ బాబు దృష్టికి చేరవేస్తూ మినీ స్టేడియం కావాల్సిందేనని పట్టుబడుతున్నట్లు సమాచారం. ఇది వరకే ఐటీ మినిష్టర్ మినీ స్టేడియంపై సుముఖతగా ఉండగా త్వరలోనే మినీ స్టేడియం అవుద్దని కాంగ్రెస్ నాయకులు గట్టి ధీమాతో ఉంటున్నారు.ఇలా ఇంతమంది కృషి వెరసీ వడివడిగా మిని స్టేడియం సాకారం దిశగా అడుగులు పడుతున్న తీరుపై కాటారం ప్రజానికం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ మినీ స్టేడియం స్థలాన్ని సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.గతంలో మినీ స్టేడియంకై తిమ్మన్న కుంట చెరువు స్థలాన్ని కేటాయించగా చెరువు శిఖం భూమి అన్యక్రాంతమవుతున్నట్లుగా పలువురు ఫిర్యాదు చేసిన విషయం విధితమే.దీంతో సంబంధిత రెవెన్యూ.ఇరిగేషన్ శాఖల అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ జాయింట్ సర్వే చేయించాడు.ఇదివరకే గత కొన్ని రోజుల క్రితం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సైతం మినీ స్టేడియం స్థలాన్ని పరిశీలించారు.

ఫలిస్తున్న అక్షర దర్బార్ కృషి

మినీ స్టేడియం కాటారం ప్రజల స్వప్నమని పసిగట్టిన అక్షర దర్బార్ పత్రిక అందుకు అనుగుణంగా తన వంతు ప్రయత్నం చేసింది. అక్షర దర్బార్ పత్రికలో కాటారంలో మినీ స్టేడియం ఏమైందీ.. అందని ద్రాక్షగా మినీ స్టేడియం... అని వరుస కథనాలు వెలువడగా ఆ కథనాలు కాటారం వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టింది.కాటారం ప్రజలు అక్షర దర్బార్ ప్రచురించిన కథనాలను తమ మొబైల్స్లో వాట్సాప్ స్టేటస్ లుగా సైతం పెట్టుకున్నారు.అంతేకాకుండా కథనాలను వీక్షించిన కాటారం ప్రజలు లోకల్ వాట్సాప్ గ్రూపుల వేదికగా అక్షర దర్బార్ కథనాలను సపోర్ట్ చేసి మినీ స్టేడియంపై గల తమ వాంఛను చాటుకున్నారు.మరో వైపు సోషల్ మిడియా ద్వారా అక్షర దర్బార్ చేస్తున్న కృషిని అభినందించగా కాటారం ప్రజానికం మన్నన లను అక్షర దర్బార్ చూరగొన్నట్లయింది. ఇలా కాటారంలో మినీ స్టేడియంకై తన వంతు బాధ్యతగా అక్షర దర్బార్ చేసిన కృషి ఫలిస్తుండగా పలువురు అక్షర దర్బార్కు కృతజతలు తెలుపుతున్నారు.

డాక్టరేట్ పట్టా అందుకుంటున్న చిరంజీవి

చిరంజీవికి డాక్టరేట్..

అక్షర దర్బార్, పరకాల : కవి, రచయిత, వ్యాఖ్యాత, గాయకుడు, కాలమిస్ట్ గా రాణిస్తూ, మదర్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఫౌండేషన్ చైర్మన్ మోటె చిరంజీవి డాక్టరేట్ అందుకున్నారు. ఈ మేరకు హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ లో నిర్వహించిన కార్యక్రమంలో స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ (యూఎస్ఎ) డాక్టరేట్ అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. డాక్టరేట్ నాలో బాధ్యతను పెంచిందని, మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు స్ఫూర్తి నింపిందన్నారు. కార్యక్రమంలో సొసైటీ ముఖ్య సలహాదారులు గూడూరు చెన్నారెడ్డి, చైర్మన్ డాక్టర్ రమేష్, రుద్రమదేవి, కన్నడ నటుడు అశోక్, షేక్ హుస్సేన్, పర్వీన్, నాగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

బొజ్జ తారకం, విజయ భారతికి ఎమ్మెల్యే నాయిని నివాళి

అక్షరదర్బార్, హన్మకొండ: దివంగత పౌర హక్కుల నేత బొజ్జ తారకం, ఆయన సహచరి ప్రముఖ రచయిత్రి విజయభారతికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) ఆధ్వర్యంలో బొజ్జ తారకం 8వ వర్ధంతి సభను వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై బొజ్జ తారకంతోపాటు ఇటీవల పరమాపదించిన ఆయన సతీమణి, ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జ మాతృమూర్తి, తెలుగు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ గా సేవలందించిన విజయభారతి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భార్యభర్తలు ఇద్దరు సమాజ హితం కోసమే పని చేశారని కొనియాడారు. పౌర హక్కుల ఉద్యమాల్లో ఎంతో క్రియాశీలంగా పాల్గొన్న తారకంకు రాజకీయ నాయకుడిగానే కాకుండా రచయితగా కూడా మంచి పేరుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించిన గొప్ప నేతగా ఎమ్మెల్యే అభివర్ణించారు. కార్యక్రమంలో RPI రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య, ప్రధాన కార్యదర్శి అంకెశ్వరపు రమేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల పైడి తదితరులు పాల్గొన్నారు.

నాలుగు ఉద్యోగాలకు ఎంపికైన లక్ష్మారెడ్డిపల్లి వాసి

- రైతుబిడ్డ రాజశేఖర్ రెడ్డికి ఉన్నత ఉద్యోగం
- ఏఈఈ కొలువులో చేరిన యువకుడు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, కుటుంబ సభ్యులు

అక్షర దర్బార్,గణపురం మండలం: లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంతాల వనమల-జయపాల్ రెడ్డి దంపతుల కుమారుడు రాజశేఖర్ రెడ్డి ఏకంగా నాలుగు ఉద్యోగాలకు ఎంపికై ఔరా అనిపించాడు. చివరకు ఐబీ శాఖలో ఏఈఈగా సోమవారం విధుల్లో చేరాడు. ఏఈఈ సాధించిన రాజశేఖర్ రెడ్డి చిన్నతనం నుండి చదువులో చురుకుగా ఉంటూ ఎంతో కష్టపడి చదువుకున్నాడు. మండలంలోని చెల్పూర్ గ్రామంలో హైస్కూల్ విద్య అభ్యసించి పై చదువుల కోసం హనుమకొండలో ఇంటర్ చదివి, గూడెప్పాడ్ విట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. అనంతరం రైల్వే శాఖలో గ్రూప్-డి లో ఉద్యోగం సాధించి అందులో పని చేస్తూ, ఉన్నత ఉద్యోగాల కోసం నాలుగు సంవత్సరాలుగా కష్టపడి పాలిటెక్నిక్ లెక్చరర్, గ్రూప్ -4, ఏఈఈ ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యాడు. ఈ క్రమంలో రాజశేఖర్ రెడ్డి ఐబీ శాఖలో ఏఈఈ గా సోమవారం మొగుళ్లపల్లి ఏఈఈగా చిట్యాల ఐబీ డీఈ అమ్రపాలి ఆధ్వర్యంలో విధుల్లో చేరాడు. ఎట్టకేలకు ఉన్నత ఉద్యోగంలో రాజశేఖర్ రెడ్డి చేరడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

అక్షర దర్బార్, భూపాలపల్లి: ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు భూపాలపల్లి ఎస్సై సుధాకర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, మహనీయుల చరిత్రలను చదవాలని, మంచి సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోత్కు.ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, పోతుల పవన్,ఓద్దులసాకేత్ రెడ్డి, కొమ్మెర రమేష్ చారి, రాజుల శివ, గోలి లావణ్య, గడ్డం స్వరూప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్ట భిక్షపతి కుటుంబాన్ని పరామర్శించిన గోవింద్ నరేష్

నివాళులర్పిస్తున్న గోవిందు నరేష్ మాదిగ

అక్షర దర్బార్, పరకాల : దామెర గ్రామనికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పుట్ట భిక్షపతి మాదిగ తల్లి పుట్ట మరియమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, భిక్షపతి కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ సోమవారం పరామర్శించారు. ఆయనవెంట జిల్లెల్ల మురళి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గద్దల సుకుమార్ మాదిగ, జిల్లా అధ్యక్షులు మంద స్వరాజ్ మాదిగ, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజు మాదిగ , ఉపాధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ, కేయూ ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు గోవింద్ అనిల్ పాల్గొన్నారు.

- దసరాకు నియామకాలు
- అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో పత్రాలు అందజేస్తాం..
- అతి తక్కువ సమయంలో రిజల్ట్స్ వెల్లడించాం..
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒకే ఒక్క డీఎస్సీ..
- డీఎస్సీ ఫలితాలు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 11062 టీచర్ ఉద్యోగాలకు 2, 46, 584 మంది పోటీ..

డీఎస్సీ ఫలితాలు విడుదల

అక్షరదర్బార్, హైదరాబాద్: డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులకు దసరాకే పోస్టింగులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం సచివాలయంలో డీఎస్సీ –2024 ఫలితాలను ఆయన విడుదలచేశారు. జనరల్ ర్యాంకింగ్ లిస్టును ప్రకటించ ారు. ఈసందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్యాశాఖ అధికారులు అతితక్కువ సమయంలో 11062 టీచర్ ఉద్యోగాల భర్తీకి విశేష కృషిచేశారని అభినందించారు. 33 జిల్లాల్లో డీఎస్సీ పరీక్షలకు 2, 46, 584 మంది హాజరయ్యారని, ఫలితాలను 1:3 నిష్పత్తిలో ప్రకటించామని తెలిపారు. ఎంపికైనవారి సర్టిఫికెట్లను కలెక్టర్లు పరిశీలించిన తర్వాత దసరాలోపు పోస్టింగులు ఇస్తామని వెల్లడించారు. అక్టోబర్ 9న సర్టిఫికెట్ల వెరిఫి కేషన్ పూర్తిచేసి ఎల్బీ స్టేడియంలో 11062 అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. రాబోవు దసరా పండుగ వారి కుటుంబాల్లో సంతోషాలను నింపుతుందని సీఎం అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒకే ఒక్క డీఎస్సీ నిర్వహించిందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పరీక్షలు నిర్వహించిన ఫలితాలు ప్రకటించామని అన్నారు.

వెబ్ సైట్ లో ఫలితాలు..

తెలంగాణలో టీచర్ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 1న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. జులై 18 నుంచి ఆగస్ట్ 5 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించింది. మొత్తం 2.45 లక్షల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈక్రమంలోనే నేడు డీఎస్సీ జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదల చేశారు. ఇప్పటికే టీజీ డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షల ఫైనల్ 'కీ'ని పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఫలితాలను అభ్యర్థులు https://tgdsc.aptonline.in/tgdsc/ అధికా రిక వెబ్‌సైట్ లో చెక్ చేసుకోవచ్చు. అతి తక్కువ సమయంలోనే డీఎస్సీ ఫలితాలు వెల్లడవడంతో అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇంత కొద్ది సమయంలో ఫలితాలు విడుదలైన దాఖలాలు లేవని పలువురు పేర్కొంటున్నారు.

ఏసీబీ వలలో వెటర్నరీ అసిస్టెంట్

- రూ. 6వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన పాల్..
- నల్లగొండ జిల్లా చింతపల్లిలో ఘటన

అక్షరదర్బార్, నల్గొండ : రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ అధికారుల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. అవినీతి చేపలు ఏసీబీ వలకు చిక్కుతూనే ఉన్నాయి. ప్రతి రోజు ఇద్దరు.. ముగ్గురు ఆఫీసర్లు పట్టుబడుతున్నారు. తాజాగా నల్గొండ జిల్లా చింతపల్లిలోని పశు వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పాల్ జోసెఫ్ గౌతమ్ ఏసీబీ వలకు చిక్కాడు. గేదెల హెల్త్ సర్టిఫి కెట్ కోసం నసర్లపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు నుంచి రూ. 6 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖను సంప్రదించాడు. ఈక్రమంలోనే సోమవారం వైద్యశాలలో బాధితుడి నుంచి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పాల్ జోసెఫ్ రూ. 6 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపర్చారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ..

అక్షర దర్బార్,మహాదేవపూర్: బొమ్మపూర్ గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి తల్లి, అంబటిపల్లి గ్రామానికి చెందిన నారం రామచంద్రం మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పరామర్శించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, సీనియర్ నాయకులు అన్కారి ప్రకాష్, పెండ్యాల మనోహర్, అలీమ్ ఖాన్ పాల్గొన్నారు.

మీ సేవలు స్ఫూర్తిదాయకం

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: ఎన్నో త్యాగాలు, కష్టన ష్టాలను అధిగమించి విజయవంతంగా విధులు నిర్వహించి నేటి తరం పోలీసులకు స్ఫూర్తిదా యకం అవుతారని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ విభాగంలో సోమవారం ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ అధికా రులను సీపీ ఘనంగా సత్కరించారు. ఎస్సైలు సయ్యద్ యూసుఫ్, కుమారస్వామిని సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

ఎల్ఓసీ అందుకుంటున్న బాధిత కుటుంబ సభ్యులు

బాధితుడి చికిత్సకు ఎల్ఓసి మంజూరు

అక్షర దర్బార్,మహాదేవపూర్: మండలంలోని సూరారం గ్రామానికి చెందిన కొక్కు మాధవ్ క్యాన్సర్ తో బాధప డుతూ హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా డు. కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబుకు విషయం తెలుపగా స్పందించిన మంత్రి వెంటనే ముఖ్యమంత్రి సహా యనిధి నుండి రెండు లక్షల మంజూరు చేయించి ఆస్పత్రి సహాయకుని ద్వారా ఆయన కుటుంబ సభ్యులకు అందజే శారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సొసైటీ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : పీఏసీఎస్ అభివృద్ధే తన ధ్యేయమని చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొసైటీ ద్వారా 344 మంది రైతులకు రూ.2 కోట్ల9 లక్షల రుణమాఫీ జరిగిం దని, వారికి వెంటనే తిరిగి రుణాలు అందజేశామని తెలిపారు. అనంతరం సొసైటీ అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఇబ్రహీం, తోట సుధాకర్, తిరుపతి రెడ్డి, సమ్మక్క, డి సి ఓ తిరుపతిరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ రాజిరెడ్డి, సీఈవో రాజబాబు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ వామన్ రావు, మాజీ సర్పంచ్ కోట రాజబాబు, ఆనుకారి ప్రభాకర్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు..
- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చిచ్చుపెట్టిన కేటీఆర్ కామెంట్స్
- వరంగల్ పశ్చిమలో ముదిరిన పొలిటికల్ వార్
- రెండు పార్టీల కార్యకర్తలు, నేతల బాహాబాహీ..
- హన్మకొండ నయీంనగర్ బ్రిడ్జి వద్ద తీవ్ర ఉద్రిక్తత
- పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగిన వివాదం

నయీంనగర్ పెద్ద మోరీ వద్ద ఘర్షణ పడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు

బస్తీమే సవాల్

వినయ్‌భాస్కర్ వర్సెస్ నాయిని రాజేందర్‌రెడ్డి

అక్షరదర్బార్, హన్మకొండ: హనుమకొండలోని నయీమ్ నగర్ నాలా బ్రిడ్జి కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అగ్గి రాజేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో మొదలైన చిచ్చు వివాదానికి కారణంగా మారింది. నయీమ్ నగర్ బ్రిడ్జి అంశంపై మాట్లాడిన మాజీ మంత్రి కేటీఆర్ తాము బ్రిడ్జి కడితే ఇప్పుడున్న ఎమ్మెల్యే పూలాభిషేకాలు చేయించుకుంటున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. నయీంనగర్ బ్రిడ్జిపైనే నిన్న మీడియా సమావేశం నిర్వహించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాలెంజ్ చేశారు. కేటీఆర్ నిజమైన పొలిటీషియన్ అయితే నయీంనగర్ బ్రిడ్జి వద్దకు బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. తాను ఆధారాలతో సహా వస్తానని అన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్నా ఎందుకు నయీం నగర్ బ్రిడ్జ్ పూర్తి చెయ్యలేదని ప్రశ్నించారు.

వినయ్ భాస్కర్ అరెస్ట్..

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కేటీఆర్ కు సవాల్ విసిరిన నేపథ్యంలో ఈరోజు వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ నయీం నగర్ బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు బ్రిడ్జి వద్దకు చేరుకుని దాస్యం వినయ్ భాస్కర్ ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. మాజీ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య తోపులాట చోటుచేసు కుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు బాహాబాహీకి దిగటంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను విడదీశారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు బీఆర్ఎస్ శ్రేణులను అదుపులోకి తీసుకు న్నారు. ఇక పోలీసుల తీరును నిరసిస్తూ దాస్యం వినయ్ భాస్కర్ నయీం నగర్ బ్రిడ్జి వద్ద ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. నయీం నగర్ బ్రిడ్జిని తామంటే తాము నిర్మించామంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకరిని మించి ఒకరు సంచలన వ్యాఖ్యలు చేస్తూ ప్రత్యర్థి పార్టీలను టార్గెట్ చేస్తున్న కారణంగా హనుమకొండ నయీమ్ నగర్ బ్రిడ్జిపై రగడ కొనసాగుతుంది.

పేదల జోలికి వస్తే ఊరుకోం..

రెచ్చగొట్టే చర్యలు వద్దని, కవ్వింపు చర్యలకు భయపడమని వినయ్‌భాస్కర్ అన్నారు. అరెస్ట్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఘాటుగా స్పందించారు. 30 ఏళ్ల తన రాజకీయ జీవితంలో ఇలాంటి గుండాల దాడిని ఎన్నడూ చూడలేదని అన్నారు. శిలాఫలాఖలు పగలగొట్టడం, అధికారం ఉందని పోలీస్ వాళ్ళతో అరెస్ట్ చేపించడం తగదు అన్నారు. నీకు కేటీఆర్ కు పోలికా అంటూ హెచ్చరించారు. ఈ రోజు జరిగిన ఘటన చాలా బాధాకారమని అన్నారు. ఎమ్మెల్యే నాయిని వెకిలి మాటలు మానెయ్యాలని, అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని హితవుపలికారు. పేదల జోలికొస్తే ఊరుకోబోమంటూ హెచ్చరించారు. మాపై దాడి జరిగిందని, మమల్ని అరెస్ట్ చేసి నగరం మొత్తం తిప్పారని, ఆ సమయంలో పోలీసులకు ఫోన్ లు వచ్చాయన్నారు. రాజేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నా.. పెద్దమ్మగడ్డ లో కూల్చిన సమాధుల వద్ద 48 గంటల్లో తిరిగి కట్టించాలని, కూల్చిన వారిపై కేసులు పెట్టాలని డిమాండ్‌చేశారు. కాంగ్రెస్ 420 హామీలు అమలు చేసే వరకు కొట్లాడుతామని వినయ్‌భాస్కర్ అన్నారు.

బాలికపై వృద్ధుడి లైంగికదాడికి యత్నం

దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

అక్షర దర్బార్, ఖానాపురం : అభం శుభం తెలియని మైనర్ బాలికపై ఓ వృద్ధ కామాంధుడు కన్నేసి లైంగికదాడికి యత్నించిన ఘటన ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు.. అశోక్ నగర్ గ్రామానికి చెందిన ఓ బాలికపై ఇదే గ్రామానికి చెందిన మునిగాల రాములు అనే వృద్ధుడు మాయమాటలు చెప్పి లైంగికదాడికి యత్నించాడు. గమనించిన బాలిక అమ్మమ్మ కేకలు వేయడంతో నిందితుడు పారిపోయే ప్రయత్నం చేశాడు. దీంతో స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేసి అనంతరం పోలీసులకు అప్పగించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం..

డీఎస్సీ ఫలితాల్లో మండల వాసికి 3వ ర్యాంకు

ఒకే గృహిణికి నాలుగు ఉద్యోగాలు

అక్షర దర్బార్,తొర్రూరు : డీఎస్సీ ఫలితాల్లో మండల వాసి సత్తా చాటింది. మండ లంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన దొంతోజు గీత డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ తెలుగు విభాగంలో జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు సాధించింది. దాంతో పాటు భాషా పండితుల విభాగంలో జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించింది. గతంలో కస్తూర్బా ఉపాధ్యాయ నియామకల్లోనూ జిల్లా మొదటి ర్యాంకు సాధించింది. ప్రస్తుతం గీత మహబూబాబాద్ లోని బాలికల బీసీ గురుకులంలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. ఆమెకు సూర్యాపేట జిల్లా శాలిగౌరారం మండలం చిత్తలూరి గ్రామానికి చెందిన వీరాచా రితో వివాహం జరిగింది. డీఎస్సీలో ఉత్తమ ర్యాంకు రావడంతో ఆమె నాలుగు ఉద్యోగాలు సాధించినట్లయింది. డీఎస్సీలో జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు రావడం ఎంతో ఆనందాన్నిస్తుందని, ఉపాధ్యాయురాలిగా పనిచేయాలని తన కల నెరవేరిందని, తన కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని గీత తెలిపారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

నరేశ్ రెడ్డికి అస్వస్థత

- గుండెపోటుతో దవాఖానలో చేరిక
- ఐసీయూలో చికిత్స అందిస్తున్న వైద్యులు
- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత పరామర్శ

అక్షరదర్బార్, హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డోర్నకల్ నియోజ కవర్గ నేత నూకల నరేష్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. సోమవారం ఉదయం గుండెపోటుకు గురవగా కుటుంబసభ్యులు హైదరాబాద్ నానాక్ రామ్ గూడలోని స్టార్ హాస్పిటల్‌లో చేర్పించారు. పరీక్షిం చిన వైద్యులు అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స అందిస్తు న్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత తదిత రులు దవాఖానకు చేరుకొని నరేశ్‌రెడ్డిని పరామర్శించారు. ఆయన కుమారుడు అభినవ్‌రెడ్డిని అడిగి ఆరోగ్య పరిస్థితి తెలు సుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

పాఠశాలల్లో వేడుకగా బతుకమ్మ పండుగ

రంగురంగుల పూలు పేర్చి సంబురంగా ఆడిపాడిన చిన్నారులు

అక్షర దర్బార్,తొర్రూరు: ఏబీవీపీ తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ హైస్కూల్ మైదానంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థి నులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మలను పేర్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగధారి సిద్ధూ, పూర్వ రాష్ట్ర నాయకులు పల్లె కుమార్, ఫైండ్ల రాజేష్, కాగు నవీన్, మహేష్, సాయి, గణేష్, రవి, విక్కి, సంతోష్, శ్రీనాథ్, మౌనిక, స్వప్న, మమత, అఖిల, పావని తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆదర్శవాణిలో..

అక్షర దర్బార్, దుగ్గొండి : మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శవాణి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో చైర్మన్ నాగనబోయిన రవి పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవా లని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్ భిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ కేంద్రాల్లో..

అక్షర దర్బార్ మల్హర్ : తాడిచెర్ల సెక్టార్ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాల్లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సోమవారం తీరొక్క పూలతో బతుకమ్మ తయారు చేసి వైభవంగా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్ వాడీలు అన్నపూర్ణ, పద్మ,అరుణ,జయప్రద, వెంకట నారమ్మ, లక్ష్మి, కాంతమ్మ,ఆయాలు పాల్గొన్నారు.

తొర్రూరు పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆదర్శవాణి పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు